క్లుప్తంగా

వేపాడలో వైద్యశిబిరం


శిబిరంలో సేవలందిస్తున్న వైద్యులు

వేపాడ: స్థానిక గ్రామ సచివాలయ ఆవరణలో ఎస్.కోటకు చెందిన సంజీవని సూపర్ స్పెషాలటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో 156 మందికి వైద్యు లు చంద్రశేఖర్, వేణు, మధుబాల, బాలాజీ, సాయి కిరణ్ వివిధ వైద్యపరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. సర్పంచ్ ఎం.అర్జునమ్మ, ఎంపీటీసీ గంగతల్లి, ఈటీపీ ఆర్డీ ఉమ గ్రామపెద్దలు సందర్శించారు.

ఐఎల్ఏ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

శృంగవరపుకోట: స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు బార్ అసోసియేషన్ హాల్‌లో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్(ఐఎల్ఏ) క్యాలెండర్‌ను న్యాయవాదులు గురువారం ఆవిష్కరించారు. ఐఏఎల్ ఉత్తరాంధ్ర కన్వీనర్ అప్పారావు మాట్లాడుతూ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేసేందుకు ఐఏఎల్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని, సమస్యల సాధన కోసం ఉమ్మడి కార్యాచరణ, పోరాటాలు చేయాలని కోరారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి డబ్ల్యూ.ఎస్.శర్మ, న్యాయవాదులు బి.త్రిమూర్తులు, టి.వి.ఆర్.మూర్తి, బి.రామకృష్ణ, బి.సత్యనారాయణ, ఆర్.సత్యనారాయణ, బి.శేఖర్,బాబు, సీహెచ్.ఆర్.ఏ.నాయుడు, బి.రామకృష్ణ, బి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు తగిలి గడ్డి లోడు దగ్ధం

మెంటాడ(గజపతినగరం రూరల్): మండలంలోని డోలపాలెం గ్రామం వద్ద విద్యుత్ తీగలు తగలడంతో ట్రాక్టర్ గడ్డిలోడు గురవారం దగ్ధమైందని గజపతినగరం అగ్నిమాపక శాఖ అధికారి మురళి తెలిపారు. కాలంరాజుపేట గ్రామానికి చెందిన లెంక కూర్మారావు ట్రాక్టర్‌తో గడ్డిలోడును తప గ్రామానికి తరలిస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌కు విద్యుత్ తీగలు తగలడంతో మంటలు వ్యాపించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

సర్వే రాళ్ల ఏర్పాటు పనుల పరిశీలన


సర్వే రాళ్ల ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న తహసీల్దార్ ప్రసన్నకుమార్

వేపాడ: మండలంలోని అరిగిపాలెం రెవెన్యూలో సమగ్ర భూరీసర్వే పూర్తి కావడంతో సిబ్బంది సర్వే రాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. గురువారం ఈ పనులను తహసీల్దార్ ప్రసన్నకుమార్ పరిశీలించారు. గ్రామంలో ఇప్పటివరకు 362 రాళ్లు పాతడం పూర్తయిం దని ఆయన చెప్పారు. అలాగే మండలంలోని రాయుడుపేట, జమ్మాదేవీపేట తదితర గ్రామాల్లో సర్వే రాళ్ల ఏర్పాటు పనులు శతశాతం పూర్తయ్యాయని తెలిపారు. తహసీల్దార్ వెంట మండల సర్వేయర్ అప్పలనాయుడు, సచివాలయ సర్వేయర్లు ఉన్నారు.

సెలవుల్లోనూ చదువుకోవాలి


విద్యార్థుల ఇంటికి వెళ్లి, వారు చదువుతున్నదీ లేనిదీ పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

బాడంగి: పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని, సెలవుల్లోనూ చదువుకోవాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. గురువారం మండలంలోని గజరాయునివలస, డొంకినవలస, లక్ష్మీపురం, తెంటువలస, పెద్దపల్లి, వీరసాగరం, పిండ్రంగివలస గ్రామాల్లోని పదో తరగతి విద్యార్థుల ఇంటింటికీ వెళ్లి, చదువుతున్నారా లేదా అనే విషయం పరిశీలించారు. సెలవుల్లో అనవసరంగా తిరగకుండా బాగా చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఈశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

సీసీ కాలువల నిర్మాణం

రాజాం: మండలంలోని పెనుబాక గ్రామంలో గొలివి వీధిలో రూ.3 లక్షల వ్యయంతో సీసీ కాలువలు నిర్మిస్తున్నారు. ఈ పనులను జెడ్పీటీసీ సభ్యుడు బండి నర్సింహులు గురువారం పరిశీలించి, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ఆయన వెంట పీఆర్ జేఈ ప్రభాకరరావు, తదితరులు ఉన్నారు.

ఉల్లాసంగా...ఉత్సాహంగా

'ఆడుదాం- ఆంధ్రా' మండలస్థాయి క్రీడాపోటీలు గజపతినగరం, ఎస్.కోట, చీపురుపల్లి నియోజకవర్గాల్లో గురువారం ఉల్లాసంగా... ఉత్సాహంగా సాగాయి. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్ (డబుల్స్) క్రీడాంశాల్లో నిర్వహించిన పోటీల్లో సచివాలయాల స్థాయిలో విజేతలుగా నిలిచిన జట్లు తలపడ్డాయి. మండల స్థాయిలో విజేతలుగా నిలిచి నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపికైన జట్లను ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు అభినందించారు.

– బొండపల్లి/ శృంగవరపుకోట/గుర్ల/వేపాడ/కొత్తవలస/గజపతినగరం/చీపురుపల్లిరూరల్(గరివిడి)/దత్తిరాజేరు


శృంగవరపుకోట: ధర్మవరం ఉన్నత పాఠశాలలో ఖోఖో ఆడుతున్న బాలికలు


వేపాడ: వేపాడ ఉన్నత పాఠశాలలో హోరా హోరీగా కబడ్డీ పోటీలు


శృంగవరపుకోట: ఎస్.కోట వరలక్ష్మి స్కూల్‌లో వాలీబాల్ పోటీలు


దత్తిరాజేరు: మండలస్థాయి బ్యాడ్మింటన్‌లో విజేతగా నిలిచిన కోమటిపల్లి క్రీడాకారులతో వ్యాయామ ఉపాధ్యాయులు


గజపతినగరం: క్రికెట్‌లో సెమీఫైనల్‌కు చేరిన పురిటిపెంట-1 జట్టును అభినందిస్తున్న పంచాయతీ ఈఓ జనార్దనరావు


కొత్తవలస: మండల స్థాయి పురుషుల కబడ్డీ పోటీల్లో విజేతగా నిలిచిన రామలింగాపురం జట్టు


బొండపల్లి: బొండపల్లిలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ చలంనాయుడు


చీపురుపల్లిరూరల్(గరివిడి): మండలస్థాయి వాలీబాల్ విజేతగా నిలిచిన గరివిడి సచివాలయం-1 జట్టుతో అధికారులు


గుర్ల: బ్యాడ్మింటన్ డబుల్స్‌లో విజయం సాధించిన దమరసింగి క్రీడాకారులు


కొత్తవలస: మండలస్థాయి మహిళల కబడ్డీ పోటీల్లో విజేతగా నిలిచిన కంటకాపల్లి సచివాలయం జట్టు

టీడీపీ హయాంలో జిల్లాలో అభివృద్ధి శూన్యం

- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గజపతినగరం: టీడీపీ హయాంలో జిల్లాలో చేసిన అభివృద్ధి శూన్యమని, బొబ్బిలిలో నిర్వహించిన రా కదిలిరా సభలో తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు మాట్లాడిన మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య ఆరోపించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విజయనగరం జిల్లా అభివృద్ధి గురించి పట్టించుకోలేదని, సామాజిక న్యాయం జరగ లేదని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు వాస్తవాలను దాచి తప్పుడు ప్రచారం చేస్తున్న సంగతి ప్రజలకు తెలుసని, వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఆయనకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. 14ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబునాయుడు విజయనగరం జిల్లాలో ఒక్కటంటే ఒక్క మేజర్ అభివృద్ధి కార్యక్రమమైనా చేసి ఉంటే చెప్పాలని డిమాండ్ చేశారు. దివంగత ముఖ్య మంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి కేబినెట్‌లో మంత్రిగా బొత్స సత్యనారాయణ ఉన్న ప్పుడు జిల్లాలో ఇంజినీరింగ్ కళాశాల, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ స్కూళ్ల ఏర్పాటు, ఆంధ్రా యూనివర్సిటీ విజయ నగరం క్యాంపస్ అభివృద్ధి, తోట పల్లి కాలువ పను లు 90 శాతం చేశారని, పెద్దగెడ్డ రిజర్వాయర్ శంకుస్థాపన, తాటిపూడి రిజర్వాయర్ ఆధునికీకరణ జరిగాయన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు, గిరిజన యూనివర్సిటీకి శంకుస్థాపన ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు.గజపతినగరం నియోజకవర్గంలో రూ.750 కోట్లతో రో డ్లు, బ్రిడ్జిల నిర్మాణం, పునరుద్ధరణ, ఆస్పత్రులు, పాఠశాలల ఆధునికీకరణ చేసి చూపించామని అన్నారు. తాను 500 ఎకరా ల భూమిని అక్రమంగా సంపాదించానని టీడీపీ మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు చేసిన ఆరోపణలపై ఎమ్మెల్యే మండిపడ్డారు. ఆరోపణలను నిరూపిస్తే తనకున్న భూమిని ఆయనకు రాసి ఇచ్చేస్తానని అన్నారు. జెడ్పీటీసీ గార తవుడు, వైఎస్సార్‌సీపీ మండ ల అధ్యక్షుడు బూడి వెంకటరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, నాయకులు మండల సురేష్, కె.రామునా యుడు, ఎం.లక్ష్మునాయుడు, కె.నానాజీ, అప్పలస్వామి పాల్గొన్నారు.

ఆసరా సంబరాలను పండగలా నిర్వహించాలి

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు


కొత్తవలస: వెలుగు ఏపీఎంలు, ఎంపీడీఓలతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు


శృంగవరపుకోట: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రఘురాజు

కొత్తవలస: నియోజకవర్గంలో ఈనెల 25వ తేదీ నుంచి 31వ తేదీ వరకు వైఎస్సార్ ఆసరా(డ్వాక్రా సంఘాల రుణమాఫీ) సంబరాలను పండగలా నిర్వహిం చాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. మండలంలోని అర్ధన్నపాలెం గ్రామ సమీపంలోని తన క్యాంపు ఆఫీస్‌లో నియోజకవ ర్గంలోని అయిదు మండలాల వెలుగు ఏపీఎంలు, ఎంపీడీఓలతో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా నాలుగో విడత రుణమాఫీ నిధుల జమ కార్యక్రమాన్ని పటిష్ఠంగా నిర్వహించాలని చెప్పారు. డ్వాక్రా సంఘాల్లో అర్హత కలిగిన ప్రతీ సభ్యురాలి బ్యాంకు ఖాతాకు నగదును బదిలీ చేసే ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆసరా సంబరాలను ప్రతీ మండల కేంద్రంలో నిర్వహించాలని, ఇందుకు తగిన ఏర్పా ట్లు చేసుకోవాలన్నారు. విజయవాడలో నూతనంగా నిర్మించిన అంబేడ్కర్ స్మృతివనాన్ని ఈనెల 19వ తేదీన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభిస్తారని, ప్రతీ సచివాలయం నుంచి ప్రభుత్వ ఖర్చులతో అయిదుగురిని పంపించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

లక్ష్యాలను చేరుకోవాలి

శృంగవరపుకోట: వైఎస్సార్ ఆసరా, చేయూత పథకాల అమలులో ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు పనిచేయాలని ఎమ్మెల్సీ రఘురాజు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత సంబరాలకు సిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. ఈ సంబరాలకు మండల ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు హాజరయ్యేలా చూడాలని, కోరారు. ఎంపీపీ సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ సుధారాజు, జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, ఎస్.కోట సర్పంచ్ సంతోషికుమారి, ఎంపీడీఓ శేషుబాబు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు


బొండపల్లి: గాయిత్రీ టెక్నో స్కూల్‌లో భోగి మంట చుట్టూ నృత్యం చేస్తున్న విద్యార్థులు


చీపురుపల్లి: గాయత్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

చీపురుపల్లి: స్థానిక గాయత్రీ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శివప్రసాద్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయవస్త్రధారణ, రంగవల్లులు ఆకట్టుకున్నాయి.

శ్రీకృష్ణ కళాశాలలో..

గజపతినగరం: ఎం.వెంకటాపురంలోని శ్రీకృష్ణ డిగ్రీ కళాశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. భోగి మంట చుట్టూ విద్యార్థులు నృత్యాలు చేశారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు గ్రామపెద్ద పి.వి.వి.గోపాలరాజు బహుమతులు అందజేశారు.అనంతరం శ్రీకృష్ణ జూనియర్, ఒకేషనల్ డిగ్రీ కళాశాలల క్యాలెండర్లను ఆవిష్కరించారు. కళాశాల కరస్పాండెంట్ శంకరరావు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

గొట్లాం గాయత్రీ టెక్నో స్కూల్‌లో..

బొండపల్లి: మండలంలోని గొట్లాం గాయత్రీ టెక్నో స్కూల్‌లో సంక్రాంతి సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు స్కూల్ కరస్పాండెంట్ జి.ఎరుకునాయుడు, జి.జగదీశ్వరి, ఏఓ జి.రాఘవ బహుమతులు ప్రధానం చేశారు.


గజపతినగరం: శ్రీకృష్ణ డిగ్రీ కళాశాలలో వేసిన భోగిమంట

ఆరుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

లక్కవరపుకోట: మండలంలోని ఖాసాపేట గ్రామశివారులోని ఓ లేవుట్‌లో పేకాట శిబిరంపై ఎల్.కోట ఏఎస్ ఐ ఎల్.గోవిందరావు ఆధ్వర్యంలో పోలీసులు గురువారం దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొ ని, వారి నుంచి రూ.24,040 నగదును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కేసు నమో దు చేశామని తెలిపారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

వేపాడ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు అధ్యక్షతన శుక్రవారం మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ జి.ఉమ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10: 30 గంటలకు ప్రారంభమయ్యే శాఖల వారీ ప్రగతి సమస్యలపై అధికారులతో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు హాజరు కావాలని కోరారు.

నేడు కనిమెరకలో వైద్యశిబిరం

బొండపల్లి: జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడతలో భాగంగా కనిమెరక గ్రామ సచివాలయ ఆవరణలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సచివాలయ పరిధి ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భూపట్టాల పంపిణీ నేడు

మెంటాడ(గజపతినగరం రూరల్): గజపతినగరం మండలంలోని అస్సైన్డ్ భూముల లబ్ధిదారులకు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య శాశ్వత భూహక్కు పట్టాలను శుక్రవారం పంపిణీ చేయనున్నారని తహసీల్దార్ అరుణకుమారి గురువారం తెలిపారు. ఇప్పటికే సమాచారం అందుకున్న లబ్ధిదారులతో పాటు సంబంధిత అధికారులు హాజరు కావాలని కోరారు.

సారా కేసులో మహిళకు రిమాండ్

గజపతినగరం: మండలంలోని పురిటిపెంట ఎస్సీ కాలనీలో సారా విక్రయిస్తున్న ఓ మహిళను గురువారం అదుపులోకి తీసుకున్నామని స్థానిక ట్రైనీ డీఎస్పీ ఎస్. మహేంద్ర తెలిపారు. నిందితురాలి నుంచి 135 సారా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని, ఆమెను రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

20 మద్యం సీసాల స్వాధీనం

దత్తిరాజేరు: మండలంలోని కె. కృష్ణాపురంలో అక్రమంగా మద్యం తరలిస్తున్న అదే గ్రామానికి చెందిన వ్యక్తిని గురువారం అదుపులోకి తీసుకున్నామని ఎస్, భూర్జవలస ఎస్ఐ లక్ష్మీ ప్రసన్నకుమార్ తెలిపారు. నిందితుడి నుంచి 20 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని చెప్పారు.

గొల్లలపేట సందర్శన


వైద్య సిబ్బంది, పంచాయతీ అధికారులతో మాట్లాడుతున్న ఎంపీపీ చలంనాయుడు

బొండపల్లి: మండలంలోని గొల్లలపేట గ్రామంలో పలువురు డయేరియా బారినపడడంతో గురువారం ఆ గ్రామాన్ని ఎంపీపీ చల్లా చలంనాయుడు, అధికారులు సందర్శించారు. గ్రామంలోని పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్యశిబిరాన్ని పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వైద్య పరీక్షలు చేయాలని వైద్యసిబ్బందికి సూచించారు.గ్రామంలో పారిశుద్ధ్యపనులు చేయిస్తున్నామని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, సర్పంచ్ బొండపల్లి ఈశ్వరరావు వారికి వివరించారు. ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్ , పీహెచ్‌సీ వైద్యాధికారి ఎల్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలను ఖండిస్తున్నాం

చీపురుపల్లి: కాంట్రాక్టు అధ్యాపకుల క్రమబద్ధీకరణపై వస్తున్న అసత్య ప్రచారాలను ఖండిస్తున్నామని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఒప్పంద అధ్యాపక సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ నాయకుడు పెనుమర్తి వీరబా బు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఓ పత్రికలో (సాక్షి కాదు) వచ్చిన కాంట్రాక్టు లెక్చరర్ల క్రమబద్ధీకరణకు సంబంధించి ఉన్నతాధి కారులు డబ్బులు వసూలు చేస్తున్నట్లు వచ్చిన అసత్య ప్రచారాన్ని ఖండి స్తున్నామని, ఇందులో ఎలాంటి వాస్తవం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ గైడ్‌లైన్స్ ప్రకారమే అధికారు లు అన్ని నిర్ణయాలు చేస్తున్నారని, ఇందులో ఎలాంటి అసంబద్ధ నిర్ణయాలకు తావులేదని తెలిపారు. ప్రభు త్వం కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపాలని చూస్తుంటే కొంతమంది ఇష్టం లేని వారు తప్పుడు రాతలు రాయిస్తూ అడ్డుకోవాలని ప్రయత్నం చేస్తూ, దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు లెక్చరర్ల క్రమబద్ధీకరణ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని, క్రమబద్ధీకరణ చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి తామంతా జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

ధాన్యం పరిశీలన


ఎస్.కె.ఎస్.పురంలోని కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని పరిశీలిస్తున్న జేడీ రామారావు

వేపాడ: మండలంలో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని మరపట్టే సమయంలో ముక్కలవుతున్నాయని మిల్లర్లు చెప్పడంతో జిల్లా వ్యవసాయధికారి(జేడీ) వి.టి.రామరావు వావిలపాడు, ఎస్.కె.ఎస్.పురం తదితర గ్రామాల్లో గురువారం పర్యటించి కల్లాల్లోని ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం బాగానే ఉన్నట్లు ఆయన నిర్ధారించారు. అనంతరం రామస్వామిపేట రైస్ మిల్లును సందర్శిం చారు. బ్యాంకు గ్యారెంటీ చలానాలు కట్టాలని మిల్లు యజమానికి సూచించారు.మండలానికి ట్యాగ్ చేసిన రామస్వామిపేట, పిల్ల అగ్రహారం, సోంపురం మిల్లులకు బ్యాంకు గ్యారెంటీ లేనందున జిల్లాలోని మెరకముడిదాం,గరివిడి, చీపురుపల్లి, తెర్లాం, గంట్యాడ, బొబ్బిలి, నెల్లిమర్లలో బ్యాంకు గ్యారెంటీ ఉన్న మిల్లులకు జిల్లా సివిల్ సప్లయి అధికారితో ట్యాగ్ చేయించారు. ఆ మిల్లుల నుంచి లారీలను పంపించి ధాన్యం తరలిస్తామని రైతులకు చెప్పారు. వేపాడ మండలంలో 14,865 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 4,000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని ఏఓ యశ్వంతరావు ఆయనకు వివరించారు. తహసీల్దార్ ప్రసన్నకుమార్, సీఎస్‌డీటీ ఇందిర, కొత్తవలస ఏడీఏ ఎల్.విజయ, ఏఓ సి.బి.యశ్వంతరావు, వీఏఏలు, ఏఈఓలు ఆయన వెంట ఉన్నారు.

సామాజిక భవనం ప్రారంభం


సామాజిక భవన శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: నగరంలోని ఒకటో డివిజన్ సాకేటి వీధిలో నూతనంగా నిర్మించిన సామాజిక భవనాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానికులు సామాజిక భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రారంభోత్సవం అనంతరం వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు, జోనల్ ఇన్‌చార్జ్ మచ్చు శ్రీనివాసరావు మాట్లాడుతూ, కోలగట్ల కృషితో నగరం అన్ని విధాలా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ ఎస్‌వీవీ రాజేష్, కో ఆప్షన్ సభ్యురాలు ముద్దాడ రమణి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేడ్కర్ అందరివాడు..

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

పూసపాటిరేగ: బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందరివాడని, పేదరిక నిర్మూలనకు ఆయన ఎంతో కృషి చేశారని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నెల్లిమర్ల నియోజకవర్గ దళిత సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 19న విజయవాడలో అంబేడ్కర్ విగ్రహం ప్రారంభించనున్నట్లు చెప్పారు. దేశంలోనే ఎత్తైన అంబేడ్కర్ విగ్రహం నెలకొల్పిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. టీడీపీ ప్రభుత్వం హయాంలో కేవలం ఆ పార్టీ కార్యకర్తలకే పథకాలు అందేవన్నారు. ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీ.నివాసరావు, వైస్ ఎంపీపీలు ఎస్. సత్యనారాయణరాజు, అల్లాడ రమేష్, ప్రజాప్రతినిధులు మహంతి జనార్దనరావు, దేశెట్టి గణేష్, టొంపల సీతారాం, డి. లక్ష్మణరెడ్డి, ఎల్లాజీ, దేబార్కి అప్పారావు, సంతు, రమణ, ఎద్దు సుజాత, ఎంపీడీఓ రాధిక, తహసీల్దార్ ఇ.భాస్కరరావు, పాల్గొన్నారు.